# తీయని బంధం

రచన:
శ్రీమతి నందివాడ సత్యవతి

టిక్, టక మని శబ్దం,

తలుపుతీసి ఎదురుగానున్న మనిషిని చూసి ఎవరు కావాలండీ, అని అడిగింది సుజాత.

"స్టేట్ బ్యాంకు అకౌంటెంట్ రామమోహనరావు గారిల్లు ఇదేనాండీ?" అన్నాడా యువకుడు.

అవును! అతను మా అన్నయ్యే, బ్యాంకుకు వెళ్ళిపోయినాడు.

ఓ! అలాగా! ప్రఖ్యాత రచయిత్రి సుజాత గారు మీరేనా? అన్నాడు సందేహంగా జూస్తూ.

ఏదో అంత పేరేంలేదండీ? సిగ్గుతో బదులిచ్చింది.

"తీయని బంధము" అనే సీరియల్ వస్తున్నది కదండీ! అది చదివే మీ దగ్గరకు వచ్చేను. మాట్లాడదామని అన్నాడు.

కూర్చోండి కూర్చోండి అని కుర్చీ చూపించింది. వంట ఇంట్లో వంట చేసుకుంటున్న తల్లి ఎవరమ్మా? ఆ వచ్చినది అంటూ కేక వేశారు వంట ఇంట్లోనుంచే.

నేను నవల రాసేను కదమ్మా! మాట్లాడదామని వచ్చేరు, అంది వంటింటి దగ్గర కెళ్ళి.

నువ్వు నవలరాస్తే అతను మాట్లాడటము ఎందుకే, అన్నయ్య వచ్చేక రమ్మను? అంది కొంచెము గట్టిగా.

బాగుందమ్మా నీ చాదస్తం, మా అన్నయ్య లేడు వెళ్ళిపొండి, అంటే ఏం బాగుంటుంది, నీకేం భయం లేదు, గట్టిగా మాట్లాడకు అతను వింటే ఏమైనా అనుకుంటాడు, అంటూ హాలులోకి వెళ్ళిపోయింది.

"లక్ష్మీ" అంటూ కోడల్ని పిలిచి, చూడు! ఎవరో వచ్చారుట, సావిట్లో ఉన్నారు అని కోడలిని పురమాయించింది.

ఇబ్బందిగా వదిన వంక చూసింది సుజాత.

నీకేమి భయములేదు అన్నట్లు కళ్ళతోనే జవాబిచ్చింది. కాఫీ తెస్తాను మీరు మాట్లాడుతూ ఉండండి అంటూ వంటిల్లోకి దారి తీసింది లక్ష్మి.

ఎక్స్యూస్ మీ, లేటయింది ఏమనుకోకండి అంటూ అతని కెదురు కుర్చీలో కూర్చుంది.

ఇంతలో పనిపిల్ల చేత మూడు కప్పుల కాఫీ పట్టించుకొచ్చింది. మా వదిన మిసెస్ లక్ష్మీ మోహనరావు, బి.ఏ. అని పరిచయము చేసింది.

"నమస్కారమండీ"

నమస్కారం, నన్ను మీకు తెలియదు కాబట్టి నాకు నేనే పరిచయము చేసుకుంటాను. నా పేరు కృష్ణారావు, యం.ఏ. ప్యాసయాను. మాది బెజవాడ, ఇక్కడ ఒక ఫ్రెండు ఉన్నాడని వచ్చేను. అతనిని తరువాత కలుసుకోవచ్చు. మిమ్మల్ని కలుసుకుందామని వచ్చేను. ప్రస్తుతం ఉద్యోగము లేదు. సినిమా తీద్దామని ఉంది. మీ నవల నచ్చింది, అందుకే వచ్చేను, అన్నాడు.

కాఫీ తీసుకోండి, చల్లారిపోతుంది, అని గుర్తు చేసింది లక్ష్మి. కాఫీ కప్పు చేతిలోకి తీసుకొని సిప్ చేస్తూ మీ నవల సినిమా తీద్దామని ఉంది, మీ ఉద్దేశ్యము చెప్పండి అన్నాడు.

మా అన్నయ్య సాయంకాలము వస్తాడు, సాయంత్రం మాట్లాడుకొందాం, మరేమీ అనుకోవద్దు అంది సుజాత.

అబ్బెబ్బె! అదేంలేదు, సాయంత్రం నాకు అర్జెంటు పని ఉంది, రేపుదయాన్నే వస్తాను, ఆదివారము కదా! అన్నాడు.

అలాగే చెయ్యండి, ఇంట్లోనే ఉండమంటాను అన్నారు ఇద్దరూ ఏక కంఠంలో.

థ్యాంక్స్; వస్తానండి! అంటూ ఇద్దరిదగ్గరా సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు కృష్ణారావు.

* * *

సాయంత్రం కొడుకు రాగానే పార్వతమ్మగారు ఏరా, అబ్బాయీ: మరి దానికి పెళ్ళి, పేరంటాలు ఏమైనా ఉన్నాయా! లేదా? 20 ఏళ్ళు వచ్చినా కథలు, సినిమాలు. నిన్ను చూసుకొనే కదురా: అది నన్ను లక్ష్యపెట్టడం లేదు. ఏం కథలో ఏమిటో నాయనా అంది నిట్టూరుస్తూ.

పోనీ అమ్మా! నాన్నగారు పోయేసరికి చిన్న పిల్ల కదా! దాని ముద్దూ ముచ్చట మనం తీర్చకపోతే ఎవరు తీరుస్తారు? నీ ఇష్ట ప్రకారమే దాని చదువు పి.యు.సి. తో ఆపుచేశానా? ఇంట్లో కూర్చొని ఏదో ఊసుపోక రాసుకుంటుంది. ఏం చేసేదమ్మా! అన్నాడు.

నీవు ఆఫీసుకి వెళ్ళిపోయేక ఎవడో వచ్చాడు. దీని నవల చదివేడుట. మాట్లాడటానికి వచ్చేడు. ఇలా అడ్డమయిన వెధవలూ వచ్చి దానితో మాట్లాడుతూంటే దాని మొఖానికి పెళ్ళి అవుతుందా? ఏ ముసలాడో కాదు? ఊరుకుందామన్నా, నామాట లక్ష్య పెట్టదు.

నేను కనుక్కుంటాన్లే అమ్మా! అంటూ వీధిలోకి టెన్నిస్ బేట్ పట్టుకొని వెళ్ళిపోయేడు.

తను రాసిన నవల సినిమా తీస్తారనగానే సుజాతకి ఎక్కడ నిలవ బుద్ధికాలేదు. తిన్నగా గార్డెన్‌లోకి వెళ్ళినది.

సూర్యాస్తమయంతో పోటీ పడుతున్న అరవిచ్చిన ఎఱ్ఱగులాబీలు, నీకన్న ఎరుపులో మేం తీసిపోలేదు అన్నట్లున్నాయి. చంద్రోదయంతో పోటీపడుతున్న మల్లెలు నీకన్న ఎరుపులో మెజార్టీయేలే అన్నట్లుంటుంది. నక్షత్రాలతో పోటీపడుతున్న చంద్రకాంత పూలను చూస్తూ సిమెంటు బెంచీమీద కూర్చుంది సుజాత.

“సుజాతా ఓ సుజాతా! అన్న వదిన కంఠం విని ఈ లోకంలోనికి వచ్చింది.”

“ఏం వదిన!” అంది తలయెత్తి.

బాగుంది తల్లీ! ఆ చెట్లలో కూర్చుంటే నీవు టైమే తెలియదు. ఇప్పుడు 8 గంటలు అయింది. మీ అన్నయ్య వచ్చేరు, నిన్ను రమ్మంటున్నారు.

అప్పుడే వచ్చేసేడా? అంటూ ఇంటిలోకి దారితీసింది సుజాత. “చూడు సుజాతా! అన్నము తినేసిరా అన్నాడు మోహన్.

భోజనముచేసి, సావిట్లో పేపరు చదువుతున్న అన్నదగ్గరకు వచ్చింది. అన్నయ్యా, నేను రాసిన నవల సినిమా తీస్తారుట. నవలను కొనుక్కుందుకి వచ్చారు. రేపు ఉదయయాన్నే వస్తున్నారుట అంది.

రేపు నాకు బ్యాంకులో పనుంది, 6 గంటలకే వెళ్ళాలి. అతను వస్తే సాయంత్రం రమ్మను అని వెళ్ళిపోయాడు గదిలోకి.

సుజాత ఆలోచనలోపడింది, అతను వస్తే నా నవల సినిమాగా తీస్తే యెవరిని హీరోగా పెట్టాలి? హీరోయిన్ యెవరు అయితే బాగుంటుంది? నవల యెలాగ మార్చి సినిమా తీయాలి? అని ఆలోచిస్తూ నిద్రపోయింది.

* * *

లక్ష్మి వంటింటిలో పని ముగించుకొని వచ్చేసరికి, మంచంమీద పడుకొని ఆలోచిస్తున్న భర్తను చూసి, “ఏమిటండీ ఆలోచన?” అంది.

తెల్లని చీరతో, తెల్లని జాకట్టు, తలలో మల్లె పూలతో ప్రత్యక్షమయిన నిన్ను చూచి దేవలోకం నుండి దిగిన దేవ కన్యలాగున్నావని నీగురించే ఆలోచిస్తున్నాను అన్నాడు.

బాగుంది నేను ఈ రోజే క్రొత్తగా వచ్చానా? అని తమలపాకులకి సున్నము రాసి, ఈనెలు తీసి, వక్కపొడి వేసి కిళ్ళీ అందించింది.

చూడు లక్ష్మి, నాకు అందుకొనే ఓపికలేదు, అని నోరు జూపాడు.

అబ్బా! అని వేలు చూసుకుంది.

అరరే! వేలుకి దెబ్బ తగిలిందా? ఏది చూడనీ, అన్నాడు. మీరేమీ చూడక్కరలేదు, అంటూ బుంగమూతి పెట్టింది. సారీ! ఏదీ చూడనీ అంటూ చేయి పట్టుకొని దగ్గరగా తీసుకొని నామీద కోపమా? అన్నాడు.



ఊహూం అంటూ నవ్వేసింది. చూడండి నేను ఒకటి అడుగు తాను జవాబు చెప్పండి, అంది "ఒకటేమిటి, తెల్లవార్లూ అడుగు చెబుతాను అన్నాడు"

అది కాదండీ! సుజాత ఇంకా చిన్న పిల్ల అనుకుంటున్నారా? అత్తయ్యగారు యెంత బాధపడుతున్నారో ఆలోచించరు, పెద్దకాలంలో ఆవిడని బాధపెట్టడం యెందుకు, సుజాతకి ఈ సంవత్సరమే పెళ్ళి చేసెయ్యాలి.

"నీలాగ, నా చెల్లెలు, క్లబ్బులంటు, బీచులంటు తిరగడం లేదు."

చెల్లెలివంటు అన్నయ్యా తిరిగేరు కదా? అంది. "నేను నీకోసం ఏమీ తిరగలేదు, బుద్ధిగా మా అయ్యా చెప్పిన సంబంధం చేసుకున్నాను" అన్నాడు.

లక్ష్మి, మోహన్ ఒకే కాలేజీలో చదువుకున్నారు. ప్రేమించుకున్నారు, పెద్దల అంగీకారముతో పెళ్ళి చేసుకున్నారు.

చూడు లక్ష్మి, నా ఫ్రెండు ఒకడు ఉన్నాడు, వాడికి చెప్పేను, వాడి చుట్టాలబ్బాయి ఉన్నాడట, తప్పకుండా పంపుతానని అన్నాడు. ఒకటి, రెండు రోజుల్లో ఆ అబ్బాయి ఇక్కడకు వస్తాడని నిన్ననే ఉత్తరం వచ్చింది, అతనికి పిల్లనిచ్చితే చాలుట, కట్నం ఏమీ తీసుకోడుట, చాలా ఆస్తి పరుడు, ఆ అబ్బాయి యం.ఏ. ఫస్టు క్లాసులో ప్యాసు అయాడు, పిల్ల నచ్చితే తరవాత విషయాలు ఆలోచించవచ్చును. అమ్మకి చెబ్దామనుకుని మర్చిపోయాను, చాలా రాత్రయింది, నాకు నిద్ర వస్తోన్నాది అన్నాడు.

తల స్నానముచేసి వదులుగా జడ వేసుకొని, యెఱ్ఱని హైలెక్స చీర; అదే రంగు బ్లవుజు, రాళ్ళ నెక్లెసు, చేతికి యెఱ్ఱ రాళ్ళ గాజులు పాలమీగడలాంటి నుదుట ఛోసకింజాకార తిలకంతో తలలో యెఱ్ఱగులాబితో అప్పుడే ఉదయిస్తున్న సూర్యునిలాగున్న సుజాతని చూసి, ఏం మరదలు పిల్లా, ఇవాళ ఐదు గంటలకే సూర్యోదయమయిన దేమిటా అని ఆలోచిస్తున్నాను, యెనిమిది గంటలైనా లేవని మరదలు ఈ రోజు సూర్యోదయముతో పోటీపడుతోంది ఏమిటి కథ? అంది నవ్వుతూ లక్ష్మి.

పో వదినా, అంది సిగ్గుతో, ఇంతకీ ఆ నిర్మాత నీ కథకోసమా వచ్చినదికి అవును, "ఏం వదినా! అన్నయ్యతో చెప్పనా? చెప్పు, ముద్దుల చెల్లెలు యెంత ముద్దుగా ఉందో చూస్తారు! నీ పెంకితనం అణచేవాడు వస్తాడులే అంది లక్ష్మి నవ్వుతూ.

పో అంటూ గదిలోకి తుర్రుయంది సిగ్గుతో సుజాత. అవును. అతను వస్తాడంటే యెందుకా కలవరం? మొదటి చూపులోనే ఆకట్టుకున్నాడు, అతని రాకకి యెందుకీ నిరీక్షణ; ఆతృత, అన్నయ్య ఫ్రెండ్సు యెంతమంది రావడంలేదు, అందరితో తను ఫ్రీగా మాట్లాడుతోంది కదా! ఇతనితో యెందుకు మాట్లాడలేకపోతూంది, అబ్బ! ఆ చూపు, ఆ మర్యాద, ఆ నిండైన విగ్రహం, అతని పరిచయము తలుచుకుంటూ ఉంటేనే ఏదోలా ఉన్నది, అతను వస్తేనే మాట్లాడడానికే భయం వేస్తున్నది, అని ఆలోచిస్తున్న, కాలింగ్ బెల్ మ్రోగడంతో ఈలోకంలోకి వచ్చింది.

ఒకవేళ అతను కాదు కదా! తడబడుతూ! వెళ్ళి తలుపు తీసింది, తలుపు తీసిన సుజాత అతనినే చూస్తూ నిలబడిపోయింది, ఒక్క క్షణం ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి, వెంటనే తమాయించుకొని రండి లోపలికి అంది.

మీ అన్నయ్యగారున్నారా? లోపలికి రావచ్చునా? అన్నాడు, తన పొరపాటు తెలిసికొని రండి రండి కూర్చోండి అని కుర్చీ చూపింది, ఇప్పుడే వస్తాను అంటూ పెరటిలోకి వెళ్ళి వదినా కృష్ణారావుగారు వచ్చారు అంది.

నీవు మాట్లాడుతూండు కాఫీ తెస్తను అంది లక్ష్మి, హాలులోకి తిరిగివచ్చింది సుజాత. దగ్గరేఉన్న పత్రికను చూస్తున్న కృష్ణారావుతో అన్నయ్య అర్జెంటు పనిమీద బ్యాంకుకు వెళ్ళాడు, సాయంత్రం ఆరడనిస్తే మిమ్మలను వచ్చి కలుసుకుంటా నన్నాడు, ఇంతలో లక్ష్మి కాఫీ పట్టించుకొని వచ్చింది, 'నమస్కారం' వినయంగా అన్నాడు కృష్ణారావు, 'నమస్కారం'. అంది లక్ష్మి. మీ నవల కొన్నాక దానిపై సర్వ హక్కులు మావండీ అన్నాడు కృష్ణారావు సుజాతవైపు చూస్తూ.

(తరువాయి 20వ పేజీలో)

(17వ పేజీ తరువాయి)

"బాగానే ఉందండీ కాని తక్కువ డబ్బుకు వస్తారని చిన్నయాక్టర్లని పెడితే, నా కథకే పేరు పోతుందండీ."

చూడండి, నేను ఇదే ఫస్ట్ టైము పిక్చర్ తీయడము, మీకూ, నాకూ కూడా నష్టములేకుండా చూస్తాను.

మరొక్కమాట డైలాగ్సు అన్నీ మీవే నవలలో పెడతామండీ, అక్కడక్కడ సినిమా అనుకరణ తప్ప, కథకూడా మార్చ దలుచుకో లేదు, అన్నాడు తిరిగితానే.

చూడండి పెళ్ళికూతురుని చూడటానికి రావడం బజారులో కూరగాయలు నాట్యము చేసినట్లు చూడటం, ఒకపాట, గంగిరెద్దులాగ ముస్తాబు, ఇవన్నీ నచ్చవండీ నాకు. నా నవలలో రాసినట్లు ఎక్కడో కలుసుకోవడం, అభిప్రాయాలు తెలుసుకోవడం, పెద్దలు అన్నీ చూడటం అలా తీయండి పెళ్ళి.

బాగుంది మరి హీరోలో అన్నాడు.

హీరో నేను నవలలో రాసినట్లు యుండాలండి ప్రేమించి పెళ్ళి చేసుకున్నానని వంగి వంగి తిరగడం, అలా అని పెళ్ళి అయిన మర్నాటినుంచే కట్టుఖాయిదాలలో పెట్టడం, ఈ రెండూ కాక పెళ్ళవగానే చెల్ రంగా అంటూ దాటేయడం నాకునచ్చవండీ.

మరి చెప్పండి మీ హీరో ఎలాగుండాలో? చూడండి అని తలపైకెత్తి చూసేసరికి అతను తనవైపే చెలిపిగా చూస్తున్నాడు, మరి మాట్లాడ లేకపోయింది, ఏదో లజ్జ భారంతో కళ్ళువాల్చేసింది. పక్కకి చూసేసరికి వదిన లేదు.

చూడండి...

మరి తలఎత్తలేకపోయింది. సాయంత్రం వస్తాను మీ అన్నయ్యగారు వచ్చేక కలుస్తాను అని వెళ్ళి పోయాడు.

చూడు లక్ష్మీ గార్డెనులో కుర్చీలు వేయించు అన్నాడు మోహన్. పనిపిల్లచేత అన్నీ వేయించిన లక్ష్మి. రండి, ఇలా కూర్చుందాం అన్నాడు మోహన్. భాస్కర్రావుగారు మీకు ఈ లెటరు ఇమ్మన్నారండీ, అన్నాడు. ఉత్తరం చదవగానే లక్ష్మీ అంటూ కేకేసి, నిన్నారాత్రి నీకు చెప్పేను కదా! ఫ్రెండు ఉత్తరం రాశాడని అతనే ఇతను, మన అడ్రసు ఇచ్చి పంపేడు అన్నాడు కృష్ణారావుని చూసి ఆశ్చర్యపోయింది లక్ష్మి. ఇతను...అని మనస్సులో అనుకొని అత్తగారికి చెప్పడానికి బయలుదేరింది.

సుజాతా, ఇంకా నీ టాయిలెట్ కాలేదా తల్లీ, అగ్రిమెంటుమీద సంతకము పెట్టడానికి రా అంటూ సుజాతని తీసుకొని గార్డెన్ లోకి నడిచింది లక్ష్మి.

లేతాకుపచ్చ నైలెక్సు చీర, అదే రంగు బ్లవుజు, ఆకు పచ్చ రాళ్ళ నెక్లెసు, ఆకు పచ్చ రాళ్ళ దుద్దులు, చేతికి ఆకు పచ్చ గాజులు, ఒడిచేతికి బంగారపు చైన్ వాచీ వన కన్యలాగున్న సుజాతాని చూసి యుగుల యారు అందరూ.

అక్కడ కాగితాలూ ఏమీ కనబడలేదు, అంతకన్న ఆశ్చర్యము, కోపంతో రుసరుసలాడుతూ ఉండే అమ్మ వంటి నిండా పమిట కప్పుకొని వస్తున్నాది.

మా అమ్మగారు అంటూ పరిచయం చేసేడు మోహన్. చూడమ్మా, ఇతని పేరు కృష్ణారావుగారు, నా ఫ్రెండుకి చుట్టాలు, వీరిది బెజవాడ, యం.ఏ. ఫస్టు క్లాసులో ప్యాసయ్యాడు. మన సుజాతని చూడటానికి వచ్చేరు, అన్నాడు అది విన్న సుజాతకి అయోమయంగా వుంది.

చూడు బాబూ! అమ్మగారూ, నాన్నగారూ బెజవాడలోనే వున్నారా? మా అబ్బాయి వచ్చి అన్నీ మాట్లాడుతాడు అంది.

అలాగేనండీ, అన్నాడు. కాఫీ తేవడానికి వెళ్ళినది, అత్తగారి వెనకే లక్ష్మీకూడా వంటింట్లోకి వెళ్ళింది.

మీ అడ్రసు ఏమిటీ చెప్పండి రాసుకుంటాను, అని పెన్ కోసం గదిలో వెళ్ళాడు మోహన్.

మీ హీరో గురించి చెప్పేరు కాదు అన్నాడు మోహన్, ఇంకేమి చెపుతుంది, పులకలు వేసే మనసుని బలవంతంగా అణచుకుంటోంది.

ఈ డ్రస్సులో మీరు అచ్చు వన కన్యలాగున్నారు. మిమ్మల్ని నేను మోసం చేయడం లేదు, మీ నవల తప్పకుండా సినిమా తీస్తాను, సినిమా రిలీజ్, మన పెళ్ళి రోజు ఒక రోజే అయ్యేలా చేస్తాను మీకు ఇష్ట

# ప్రతీకారం!

రచన :
శ్రీ డి. వెంకటేశ్వరరావు.

శ్రమ తమ పనులు ముగించుకొని వెళ్తున్నారు జనం. ఇక తమ పనికూడా అయిపోయిందన్నట్టుగా, దండయాత్రకు బయలు దేరుతున్నట్లుగా పక్షికోటి కిలకిలా రావములతో తమ గూళ్ళకు చేరుకుంటున్నాయి. ఇక అందరూ పోయిం తర్వాత నేనేం చేయాలన్నట్టుగా తన భుజ స్కంధములపై మోసిన భారాన్ని దించుకొం టున్నాడు భానుడు.

"చీకడి పడుతోంది ఎల్దామా"? అన్న నారయ్య మాటలకు, అంతవరకు ప్రకృతి ఒడిలో సేద తీర్చుకొంటున్న సీతయ్య ఉలిక్కి పడి "నేను రాను నువ్వు పోరా నారిగా" అంటూ ఆలోచనామృతాన్ని ఆస్వాదించ సాగాడు.

ఒరేయ్ సీతయ్యా "సుందరయ్య మామ ఎలాగో మా రేళ్ళు నిండి ఎల్లిపోయినాడు. తిరిగి రాడుగా? సైగా మనిషి పుట్టేముందు మరణమనే జంజాన్ని మెడలో ఏసుకొని మరీ పుడతాడన్న ఇసయం మర్చిపోతున్నావు, మామపోయి పదీ రోజులుకూడా కావత్తుంది రోజూ ఇదేం వాలకంరా నీది, ఎప్పుడూ ఒకే ద్యేస పనికిరాదురో సీతయ్యా. పిచ్చిపట్టుద్ది... పిచ్చి ఆ..." అంటున్న నారయ్య మాటలకు అంతవరకు ఆలోచనలలో మునిగిన సీతయ్య ఉగ్రమూర్తికి బానిసయ్యాడు.

పూనకం వచ్చిన వాడిలా ఊగిపోతూ 'ఒరేయ్ నారిగా పుట్టంగానే అవ్వను కోల్పోయిన నన్ను అవ్వా అయ్యా అన్నీ తనై నన్ను సాకిండు మా అయ్య. అటువంటి దేవుణ్ణి పొట్టన బెట్టుకొన్న వారిని నేను పెపంచానుండి ఎల్లె ముందు తుదముట్టించి గాని సివరికి హాయిగా తృప్తిగా సస్తానురా' అంటూ నారయ్య చేయిని గట్టిగా నొక్కాడు ఇదే శపథం అన్నట్టుగా.

గ్రహణం పట్టినట్టుగా మబ్బులు సూర్యుని కప్పివేశాయి, అప్పుడప్పుడు గాలి తాకిడికి మేఘుడు చెల్లాచెదు రౌతున్నాడు.

మామూలుగా పొలంలో పనిచేసుకొంటున్న సీతయ్యకు ఎక్కడో ఏడుపులు, చిన్నగా అరవటం ఉరికినట్టుగా కావటం చూచి పనిని ప్రక్కకు నెట్టి అటుగా వెళ్ళాడు. సింగిని వశపరిచుకోడానికి, వేయి నాలుకలతో ఒకే సారి కాటు వేయడానికి సిద్ధంగాయున్న ప్రెశిడెంటు శేశయ్య కనబడేసరికి, సీతయ్యకు సర్వ ఆలోచనలు కొంతకాలం ఘనీభవించాయి, సకల చరాచర ప్రపంచము స్థంభించిపోయింది. ప్రకృతి జడ పధార్థంగా అనిపించసాగింది. మబ్బులు క్రమ్మి ఘుసగ్గా కనిపిస్తున్న ఉదయ భానుడు నల్లగా మారిపోయినట్లుగా, సర్వం

---

మేనా? అన్నాడు నమ్మలేనట్లుగా అతని కళ్ళలోకి చూసింది.

ఇంకా మీకు నమ్మకము లేదా? అంటూ సుజాత కళ్ళలోకి చూస్తూ మృదువుగా చేతిలో చెయ్యివేసి 'ప్రామిస్' అన్నాడు.

చూడు సుజా నీ తీయని బంధం నవల మనకి పీడని బంధంగా మారింది, అంటూ దగ్గరగా తీసుకున్నాడు, అతని కౌగిలిలో గువ్వపిట్టలా కరిగిపోయింది సుజాత, వాళ్ళని చూసి చందమామ పక్కన నవ్వి, మబ్బుల చాటుకి వెళ్ళిపోయాడు.